ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74002

ఉదయం ★★

Regd. A-394

Public Relation, Hyd. A. P.

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు
క్యాబినెట్ 99 అం॥ వరకు
కంట్రాక్టు కాలం అం॥ 18 ౬-00
100 అం 12 నెలలు „ 3-00
కంపెనీలు పెండరు. కోరు నోటీసులు „ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు „ 4-00

ఆంధ్రభూమి

ఎడిటర్. గోరాశాస్త్రి

ఆంధ్ర భూమి చందా రేట్లు

	హోమ్‌ద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20
నెలకు	రు. 2-85	రు. 2-50

110250

సంపుటి: 2 సంచిక 123 * సికిందరాబాద్, 5-2-1962 సోమవారం * 4 పేజీలు: 7 నయాపైసలు

సామాన్యునిఅందుబాటులోలేనిస్వాతంత్ర్యం.స్వాతంత్ర్యంకాదు

అశేష ప్రజల దారిద్ర్య విమోచనానికి కృషిచేయడం మనకర్తవ్యమని నెహ్రూ ఉద్ఘాటన

నెహ్రూ విమానాన్ని మేమూ చూశాం!

కడప, ఫిబ్రవరి 4

ప్రధాని నెహ్రూ ఆగమన సందర్భంలో కడప విమానాశ్రయంవద్ద అనందోత్సాహాలతో వేలాది ప్రజాసమీకరణ జయ జయ ధ్వానాలు చేశారు. ఇనుక వేసినా కాళ్లకింద గా జనసందోహం హెచ్చి ది.

విమానంనుంచి దిగి విశ్రమమునకు విమానాశ్రయంలోనికి మనారు రెండు వర్గాలుగలు మోదవరకూ ప్రజలుగుమిగూడారు. అటుపై విమానంనుంచి దిగి ప్రధాని విమానాశ్రయం లోపలి తమవంద్దకువెళ్తున్న కొంతలో కొద్ది చేపుమాత్రం ఎక్కడివాళ్ళక్కడ నిల్చి బడిన కారణంగా త్రొక్కిసలాట జరగలేదు. అంతకుతరకూ విమాన వద్దకు ఎగబడినవారు ప్రధాని దిగి వెళ్ళగానే అయనను అనుసరించి విమానాశ్రయానికి కొంతదూరంవచ్చారు.

విమాన రంగ వద్దకు హాజరుయ్యేందుకై ప్రధాని వగరానికి బయలుదేరగానే వేలాది ప్రజలు అయన వచ్చిన విమానమెక్కడా గుమిగూడి దా వి వరిశీలించారు. దగ్గరిలో బారిని కాందిపంత కే వచ్చినవి వరంగోషంతో "తేమ సందిశీ ఏమాయ్నుయాకు అని పెద్దగా అరచుకొంటూ వరస్పరం చెప్పుకొన్నారు

ఈ జనసందోహాన్ని తొలగగొట్టేందుకు పోలీసులకు కొందిపేపు వచ్చింది.

ఈ అవ దోత్సాహాలు మితిమీరిన ప్రజా వీక్షణ క్రమం కమంగా ఆ ప్రదేశమంతా తరలిపెళ్ళడంలో జనస దోహం తగ్గింది.

ఎగ్జిబిషన్‌లో ఆకర్షిస్తున్న అటవీ శాఖ విభాగం

హైదరాబాద్ ఫిబ్రవరి 4

అఖిలభారత పారిశ్రామిక సదర్శనంలో అటవీశాఖ శతవార్షికోత్సవానికి సంబంధించిన స్టాలు ప్రత్యేక ఆకర్షణీయంగా ఉంది. అటవీశాఖ అభివృద్ధిని సూచించే చిత్రాలు మొదలుగా తయారుచేశారు.

తక్కిన రాష్ట్రాలతోపాటు ఆంధ్ర ప్రదేశ్‌లో అటవీశాఖ శతవార్షికోత్సవాలు ఇటీవల బ్రహ్మాండంగా జరిగిన వివరాలు పాఠకులకు విదితమే.

మత సంస్థల వలలో చిక్కుకోరాదని నగర సభలో హెచ్చరిక

హైదరాబాద్ ఫిబ్రవరి 4

రాజకీయ స్వాతంత్ర్యాన్ని సామాన్యునికి అనుభవయోగ్యం చేసినప్పుడే దానికి సార్థకత చేకూరుతుందని, అవిధంగా కానప్పుడు అట్టి స్వాతంత్ర్యం నిరర్థకమనీ భారత ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ, నైజాంకళాశాల ఆవరణలో ఒక పెద్ద బహిరంగ సభలో వక్కాణించారు.

దేశం సత్వరగతిని అభివృద్ధిచెంది, దారిద్ర్యంనుంచి విముక్తి చెందవలెనంటే భారత ప్రజల మనస్తత్వాన్ని అధునాతనం కావించి సంపు పరమైన ఆలోచనను ప్రేరేపింప చేయాలని, ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు.

'మజ్లిస్' వల్ల ముస్లిములకే ఎక్కువ అపకారం

లక్షమందికి పైగా ప్రజలు బహిరంగ సభకు హాజరైనారు.

శ్రీ నెహ్రూ వక్తలో మాట్లాడుతూ, సామాన్యునికి అందుకి గుర్తుగా అక్కడ రావి శేషం రాజకీయ స్వాతంత్ర్యం వర్ధిస్తేనే దని అన్నారు.

యాగాలు తరబడిగా దారిద్ర్యంతో అవస్థలు పాలవుతున్న అశేష భారత ప్రజానీకానికి రాజకీయ స్వాతంత్ర్యం పరిశీలనకు అనుభవయోగ్యం చెయడమే మన లక్ష్యమని ప్రధాని అన్నారు. పోలీసుల సూత్రాల ద్వారా, ఆర్థిక స్వేచ్ఛను సాధించే తప్పనిసరి ఇది సాధ్యమని కూడా శ్రీ నెహ్రూ వివరించారు.

శ్రీ నెహ్రూ నేడు విజయవాడ, కడప, కరీంనగర్, హైదరాబాద్‌లలో జరిగిన బహిరంగ సభలలో ప్రసంగించారు. ప్రతి లక్షమంది పైగా ప్రజలు అయన ఉపన్యాసాలను విన్నారు. ప్రతి నగరం వద్దనికి బ్రహ్మాండమైన స్వాగత తెప్పి ది.

ఒక దశాబ్దంలో పారిశ్రామిక విప్లవాన్ని పూర్తి చేసే దుకై సమైక్యతతో శరవేగంగా ఎయిందవ సంలేని అవశ్యకతను ప్రతి బహిరంగ సభలోనూ ప్రధాని నెహ్రూ నేడు వివరించారు.

ప్రజా స్వామికంలో అభివృద్ధి విరోధక శక్తులకూ, మతమత తత్వాలకూ అవకాశం లేదనీ, పోవలిస్తు సమజంలో వాటికి స్థానం మరింత తక్కువనీ, అందువల్ల వాటిని నిర్మూలించాలని అన్నారు. భారత దేశంలో కులతత్వాన్ని రూపుమాపే సమయం ఆసన్నమైంది, దేశాన్ని అది బలహీన పరచింది అని అన్నారు.

యాఎత్తు భాషా ప్రదేశ్ ధృష్టిలో ఉంచుకొనే ప్రతి సమస్యనూ ఆలోచించాలే కాని, ఒక గ్రామాన్ని గాని జిల్లాను గా నీ రాష్ట్రాన్ని గాని దృష్టిలో పెట్టుకొని ఎప్పుడూ ఆలోచన కూడదని ప్రజలను హెచ్చరించారు. "ఈయావ ద్భారత దేశంమీది. దేశానికంటె తక్కువైన రాష్ట్రాన్ని గురించిగానీ, జిల్లా లేమన గ్రామాన్నిగురించిగాని అధికంగా ఆలోచించ రాదన్నారు.

దేశాన్ని పురోగమింప చేయగల పదార్థం కాని, కార్యక్రమంగాని కాంగ్రెసుకు విడా ఉరోక పార్టికి లేదన్నారు.

శరవేగంతో వయవిన్నస్తు పురోగమన పథంలో అంతరాయాలు కలిగించడమే ఆ పార్టీలు చేయగలవన్నారు.

స్వతంత్ర పార్టీ అభివృద్ధి విరోధక పార్టీ అని పేర్కొంటూ ఆ పార్టీవారు అజ్ఞు వీర్కొంటున్నారని, దానికి కారణం అగిగితే కాంగ్రెసేనని చెపుతారని అన్నారు.

స్వతంత్రపార్టీ ఏమిచేసిందో ఎవరికీ తెలియదనీ, దాని చేతలు ఎవరికీ అతుపట్టవనీ, లెకపోతే దేశాన్ని పురోగమింప చేయకుండా పురాతన పద్ధతులనే పునరుద్ధరించాలని వారు అభిలషిస్తున్నారనే సంగతి మాకు ఎల్లరకూ విదితమేనని అన్నారు. దేనైతే మనం మార్చ దలిచామో దానినే వారు ప్రతిపటిస్తున్నారన్నారు.

కమ్యూనిస్టు పార్టీని ప్రస్తావిస్తూ, వలసవాద అంతరాయాలు రూపుమాపి సమతను స్థాపించాలనే ఉత్తమ సిద్ధాంతాలను కూడా వారు చెప్పారనీ, దీనిని మనం అంగీకరిస్తామనీ అన్నారు. అయితే తప్పుడు పనులు కూడా బాగానే చేశారన్నారు

కుల మత పార్టీల 'వల'

కుల మత పార్టీల ప్రభావం 'వలలో' చిక్కి కొరాదనీ ప్రధాని నెహ్రూ ప్రజలను హెచ్చరించారు. కుల మత శక్తులు ఈ వారు ఇప్పుడే దేశంలో బలం ఎత్తుతున్నవనీ అయి అన్నారు

ముస్లిం లీగ్ కార్యకలాపాలపై విమర్శ

ముస్లిం లీగ్ కార్యకలాపాలు దేశవిభజనకు దారి తీసినవనీ, పైగా హిందూ మహాసభ, జన సంఘం వంటి సంస్థలు ప్రచారం చేయడానికి కూడా దోహదం చేసిన వనీ అయన అన్నారు.

జనసంఘం ఆర్. యస్. యస్. సంస్థకు రాజకీయ రూపమేనని కూడా శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

మత సంస్థలు దేశశ్రేయస్సుకు అత్యంత హానికరమైనవని ప్రధాని పేర్కొంటూ, ముస్లిం లీగ్‌వల్ల ఇండియాలో ముస్లిములకు హెచ్చుహోవి కలిగిందని అయనన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "ఇక్కడ ఒక ముసలి సంస్థ ఉన్నదని నిన్నను ఒకవ్యక్తి ప్రజల జీవితాలతో (మిగిలి శేష పేజీ)

టైపురైటింగ్ ప్రాక్టికల్ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4

గత అక్టోబరులో నిర్వహించిన టైపురైటింగ్ పరీక్షలో హైదరాబాద్ కేంద్రంలో ఉత్తీర్ణులైన వారిలకి ఈ నెల 8 నుండి 10 వ తేదీవరకు మంత్రి పేట గవర్నమెంటు కామర్సు స్కూలులో ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు ప్రకటిస్తున్నారు.

దక్కన్ ఉర్దులో జాతీయ సమైక్యతా సంప్రదాయాలు

రాష్ట్రైకాడమి రచన పోటీకి అంకంగా నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 4

"దక్కన్ ఉర్దూలో" జాతీయ సమైక్యతా సంప్రదాయాలు అనే అంశంపై పాంపన్నకృతికలు, సాహిత్య రీత్యా తెలుగు మహారాష్ట్ర, కన్నడ భాషల ప్రభావం, అనే అంశంపై తమ రచన వ్రాతప్రతికి 2 వేల రూపాయలు బహుమతిగా ఇవ్వాలని రాష్ట్ర సాహిత్య అకాడమీ నిర్ణయించినట్లు శ్రీ దేవులపల్లి రామానుజరావు వేడిక్కడ ప్రకటించారు. ఎంపికలను పంపేందుకు తుదిగడువు సెప్టెంబరు 15 వ తేదీ అని అయన పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే వారు తమ రచన రెండు ప్రతులను పంపాలి. స్వతంత్రంగా రచనలే పోటీకి స్వీకరిస్తారు. అనువాదాలను పోటీలో అంగీకరించరు. బహుమతి పొందిన రచనపై కాపీరైటు హక్కులు అకాడమికే చెందుతాయి.

పోలింగు కేంద్రాలలో పార్టీలు అనుసరించవలసిన విధానాలుపై

ఎలక్షన్ కమీషన్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

పోలింగు కేంద్రాలలో అభ్యర్థుల ప్రచారంపై కొన్ని నిషేధాలు కలిగినా ఎలెక్షన్ కమీషన్ వివరణ ప్రకటన చేసింది.

గుర్తు కొరకై వోటర్లకు అవినీతికారులు యిచ్చినంపే చీటీలలో ఏ విధమైన వివరాలు కాని పలానా అభ్యర్థికే వోటు చేయాలన్న సూచనలు ఉండరాదని వోటర్లు ఓటింగులో ఆ వోటరు వరస సంఖ్య, పోలింగు స్టేషన్ పేరు సూచించవచ్చునని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

'పాకిస్తాన్ టైమ్స్'లో ఇప్తికారుద్దిన్ వాటాల వేలం

అసాధారణ గెజిట్‌లో ప్రభుత్వ ధృవీకరణ

కరాచి, ఫిబ్రవరి 4

లాహోర్‌లోని ప్రొగ్రెసివ్ పేపర్స్ లిమిటెడ్‌కు చెందిన "పాకిస్తాన్ టైమ్స్" దానిని ఆమలింద ప్రచురణలో మియాన్ ఇఫ్తికారుద్దీన్, అతని కుటుంబానికి చెందిన వాటాలను గత సంవత్సరం నవంబరు నెలలో వేలం వేసినట్లు పాకిస్తాన్ ప్రభుత్వ ధృవపరచింది.

జంటనగరాలకు పాలు సప్లై

రోజుకు 7 వేల శేర్లు అందచేస్తున్నట్లు అంచన

హైదరాబాద్, ఫిబ్రవరి 4

ప్రయోగాత్మక పాల సరఫరా పథకం క్రింద రోజుకు 7 వేల శేర్ల పాలు వేకరించి జంటనగరాల్లోని వినియోగదారులకు అందచేస్తున్నట్లు అంచనా వేశారు.

ఈ పథకం లక్ష్యం రోజుకు 12 వేల శేర్లు

నెల్లూరు జిల్లాలో శ్రీహరి కోటకు రోడ్డు నిర్మాణం

ఎ. సి. సుబ్బారెడ్డిచే ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి పత్రికలో)

నూళ్ళూరుపేట నుంచి శ్రీహరికోట రోడ్డు నిర్మాణాన్ని మాజీ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నూళ్ళూరుపేటలో విస్తృత ప్రారంభించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ రేణాల లక్ష్మీనరసారెడ్డి పథకం అధ్యక్షత వహించారు.

ఈ రోడ్డు పొడవు పదమూడున్నర మైళ్ళు రెండేళ్లలో ఈ నిర్మాణం పూర్తి అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇందుకై 9.56 లక్షం రూపాయలు మంజూరు చేసింది.

ఉపగ్రహ శ్రీహరి కోటకు రోడ్డు పొడగ్గా కాదు, ఇటి పడవలలో అక్కడికి చేరకోవాలి.

ఎన్. జి. వోల కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 4

గత నెల 27వ తేదీ జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వోద్యోగులకిచ్చిన కోర్కెల విషయమై ఏ విధమైన నిర్ణయం తీసుకొనని పక్షాన ఎదురైనట్లయితే సమీక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, నాలుగవ తరగతి ఉద్యోగుల కార్యవర్గాలు విస్తృతస్థాయి ప్రత్యేక సమావేశం జరిపాయి.

ఈ నెల 9వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా సామూహిక పదర్శనలు జరిపి, 12వ తేదీ జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో అయినా తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అర్థించే తీర్మానం ఆమోదించాలని అన్ని ఉపసంఘాలకు సంఘాల ఆదేశం ఇచ్చాయి.

'అష్టగ్రహ కూటం శుభప్రదమే'

శ్రీ సంజీవరెడ్డి అభయం

హైదరాబాద్, ఫిబ్రవరి 4

ప్రధాని ప్రవంగానికి ముందు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ ఒక రాశిలో అష్టగ్రహకూటమి సంభవించడంవల్ల ఏదో ప్రళయం ఎస్తుందన్నారు కాని ఇంతవరకు అట్టిదేమీ సంభవించలేదనీ బహుశా ఇది ప్రజలకు మంచినే తెచ్చిపెడుతుందనీ అన్నారు.

గ్రహకూటం ప్రారంభమై రెండవరోజు

నిరపాయంగా గడచిన వైనం: దేశవ్యాప్తంగా అర్చనలు-ఆరాధనలు

అహమదాబాద్, ఫిబ్రవరి 4

అష్టగ్రహ కూటం ప్రారంభమై నేడు రెండవ రోజునగా దేశవ్యాప్తంగా జపతపాలు, సామూహిక ప్రార్థనలు హోమాలు, అన్న దానాలు జోరుగా సాగుతున్నాయి.

గుజరాత్ రాష్ట్రంలో వాడగు మూలల నుంచి వచ్చిన బ్రాహ్మణులు ఇక్కడికి 8 మైళ్ళ దూరంలో ఉన్న పరోడాపద్దనుమారు నెల రోజుల అష్టగ్రహకూటదృష్టిలో ప్రత్యేక పరారంభంపంచి ప్రదేశాలలో ఏ విధమైన వినాదం కాని పలానా అభ్యర్థికే వోటు చేయాలన్న సూచనలు ఉండరాదని వోటర్లు ఓటింగులో ఆ వోటరు వరస సంఖ్య, పోలింగు స్టేషన్ పేరు సూచించవచ్చునని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

మునిసిపల్ కార్పొరేషన్ వారు ప్రత్యేకంగా బస్సుల ఏర్పాటుచేశారు. ప్రతి నిత్యం సుమారు 300000 మంది ప్రజలు యజ్ఞశాలకు వెళ్ళి క్రతువునుదర్శించి తిరిగివస్తున్నారు. బళ్ళమీద, కార్లమీద, సైకిళ్ళమీద రైళ్ళమీద, కార్లమీద, కొన్ని వేల మంది ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి, క్రతువును దర్శించిపోతున్నారు.

బ్రిటిష్ తపస్వులు

కెన్సింగ్టన్, ఇంగ్లండ్ (వాయువ్యభాగం)

ఫిబ్రవరి, 4

ఈ వారాంతంలో ప్రపంచానికి అలవరిరోజు వస్తుందని అనుకుని, దానిని నిరాశరించేందుకుగాను, ఏడుగురు బ్రిటిష్ పౌరులు నిన్నటినుంచి ఇక్కడి ఒక కొండ కొమ్మునక్కొచ్చిని ప్రార్థనలు ప్రారంభించారు. ఒక నెవుల హిమపాతం తీవ్రంగా ఉన్నా, దానిని లెక్కచేయకుండా వారు ప్రార్థనలుచేస్తున్నారు.

పాకిస్తాన్‌లో ఉర్దూ ప్రచారోద్యమం

లాహోర్ విద్యాపేత్రల ముందంజ

లాహోర్, ఫిబ్రవరి 4

లాహోర్‌లో వాణిజ్యవర్గంలో ఉర్దూను ప్రచారం జరుగుతూ చేసే ఒక ఉద్యమం కొనసాగుతున్నది. కొంతమంది విద్యావేత్తలు, ఉర్దూ అభిమానులు కలిసి ఒక సంఘంగా యేర్పడి దుకాణాలను వ్యాపార సంస్థలను పిందర్శి చి వారు తమ సన్నదలపిక, పకటించే బోర్డులమీద అక్షరాలలో కాక ఉర్దూలోనే వ్రాయమని కోరారు. యిందులో శ్రీమతి ప్రముఖుల పాత్ర వహిస్తున్నారు.

(ఎ. ఎస్. ఎస్)

న్యూగినీకి డచ్ సైనికుల తరలింపు

మరొక యుద్ధనౌక కూడా ప్రయాణమై వస్తున్నట్లు ప్రకటన

హాలెండ్, ఫిబ్రవరి 4

ప్రొరదుస్తుల్లోఉన్న 110 మంది సైనికులతో డచ్ భార్కుడువిమానం డచ్ న్యూగినీలో నేడు దిగింది.

టోక్యో విమానాశ్రయంలో దిగడానికి జపాన్ అనుమతి నిరాకరించిన పరిణామంగా ఈ విమానం అమనరు డా మ మంచి అలాస్కా, హవాయి, పేక ఐలెండుల మీదుగా ఇక్కడకు చేరింది.

ఉత్తరకొరియాలో విమానాల నౌకాస్థావరంద్వారా ఈ సైనికులు దిగారు. అదనపు బలగం సమకూర్చడానికి వీరిని రాబించలేదని ఉపసంహరించబడిన పాతదళాల స్థానే వారిని ఇక్కడకు తరలించడం జరిగినదని డచ్ ప్రభుత్వం ఎవరించింది.

వెదరులాండ్స్ ప్రభుత్వపు యుద్ధనౌక ఒకటి న్యూగినీకి వయవిన్నస్తు దళాలను చేరవలసి వచ్చింది.

కలకత్తాలో గ్రహణ స్నానాలు

కలకత్తా, ఫిబ్రవరి 4

అష్టగ్రహ కూటంలో వచ్చిన సూర్య గ్రహణ సందర్భంగా ప్రజలు అధికసంఖ్యలో నేడు పవిత్ర గంగా జలాలలో స్నానం చేశారు.

అష్టగ్రహ కూటారిష్ట నివారణ్ణ నేటి రాత్రి పూర్తిగా యజ్ఞాలు, జపతపాలు కొనసాగుతున్నాయి.

ప్రమాద పరిస్థితులు ఎదురవకుండా అధికారులు జాగ్రత్తలు చేశారు.

దేశంలో శుంఠా రద్దీ ఎక్కువగా వుండే హౌరా బ్రిడ్జి పై నేడు వాహనాలు మామూలుగానే నడుస్తున్నాయి

లావోస్‌లో యుద్ధ విరమణ సంధి ఉల్లంఘన

తటస్థ ప్రభుత్వ నిర్మాణ కృషికి అంతరాయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 4

లావోస్‌లో యుద్ధ విరమణ సంధి ఉల్లంఘించబడుతున్నట్లు వస్తున్న వార్తలు విశ్వసనీయ స్వతంత్ర తటస్థ ప్రభుత్వ సాధన ఒప్పందానికి జరిగే కృషికి ఇబ్బంది కలిగిస్తున్నవని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు.

లావోస్‌లో పెద్ద పోరాటం జరుగుతున్నదని వస్తున్న వార్తలను గురించి శుక్రవారం వారు విదేశాంగశాఖ సమాచారాధికారి లింకన్ వైట్ పత్రికలవారి వర్గాలకు సమాధానమిస్తూ పైవిధంగా అన్నారు.

లావోస్‌లో విద్వంసక చర్యలు చెలరేగినట్లు వస్తున్న వార్తల దృష్ట్యా అమెరికా ఇంకా కమ్యూనిస్టులతో రాయబారాలు కొనసాగిస్తుందా అని ఒక పత్రికా విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీ వైట్ ఇట్లా జవాబిచ్చారు.

"ఆ విషయం గురించి నాకేమీ తెలియదు. ఇంతకు ముందు అనేక సార్లు చెప్పినట్లు పోరాటం మళ్లా చెలరేగుతుందేమో యుద్ధ విరమణ ఒప్పందం ఉల్లంఘించబడినట్లే ఈ పరిణామాల వల్ల మాకోపాటు యావన్మంది హృదయ పూర్వకంగా వాంఛిస్తున్న విశ్వసనీయ స్వతంత్ర తటస్థ లావోస్ ప్రభుత్వ సాధన ఒప్పందానికి జరిగే కృషికి అంతరాయం కలిగినదే చెప్పవచ్చును."

డామన్‌నుంచి సేనల ఉపసంహరణ

డామన్, ఫిబ్రవరి 4

డామన్‌లో ఉన్న భారత సేనలను ఈ నెల 16 వ తేదీలోగా ఉపసంహరించనున్నట్లు నేడు తెలియచ్చింది.

వేడిక్కడికు వచ్చిన మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ కాందేత్ సేనల ఉపసంహరణకు ఏర్పాటు చేసినట్లు తెలుపుతున్నారు.

అవినీతి నేరానికి ప్రభుత్వోద్యోగులపై విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

గత డిసెంబరులో ప్రత్యేక పోలీసు శాఖ ఆరోపించిన నేరాల సంబంధించిన 178మంది అభియోగోద్యోగులు బహిరంగ విచారణకు గురైనట్లు ఆదికారి ప్రకటన తెలుపుతున్నది వీరిలో 21మంది గెజిటెడ్ అధికారులు ఉన్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇందులో ఇద్దరు కమీషనర్ హోదాగల అధికారులు, రక్షణ శాఖకు చెందిన మరొక అధికారు, నలుగురు, గృహ నిర్మాణశాఖకు చెందిన అధికారులు ఆరుగురు, ఆర్థిక శాఖకు సంబంధించిన అధికారులు, ఉక్కు గనుల శాఖకు సంబంధించిన అధికారులు మరొకరు, కేంద్రప్రాంత పాంతాలకు చెందిన ఇద్దరు ఇంజినీరులు రైల్వేలు, హోం, ఆరోగ్య, వరిశ్రమలు, వాణిజ్య శాఖలకు చెందిన ఒక్కొక్క అధికారు ఉన్నారని అందులో వివరించారు.

మగ్గురు ఉద్యోగులు, రైల్వే శాఖకు చెందినవారు యిద్దరు, పెట్రోలు ఎగుమతి శాఖకు చెందిన ఒకరు లంచం పుచ్చుకుంటూ పట్టుబడ్డారు.

పాక్ విదేశాంగమంత్రి సభలో ఢాకా విద్యార్థుల గల్లంతు

ఢాకా, ఫిబ్రవరి 4

పాకిస్తాన్ విదేశాంగశాఖ మంత్రి మహ్మద్ జాఫర్ కాదిర్, ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులమధ్య విస్తృత మధ్యాహ్నం 45 నిమిషాల పాటు వాగ్యుద్ధం జరిగింది.

దేశ విదేశ వ్యవహారాలకు సంబంధించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ మంత్రి విరామిచారు.

విద్యార్థులు గగ్గోలు పెట్టి మంత్రి ప్రసంగాన్ని వినివరకు డా చేశారు. ఉద్రేకాన్ని అణచుకోవలసిందిగా మంత్రి విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు. సంభాషణలను రికార్డు చేయవి వక్తలో విద్యార్థులు ప్రశ్నలకు జవాబివ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెపిన మాటలను విద్యార్థులు అంగీకరించలేదు. చర్చలలో పి ప్రతి అంశాన్ని పత్రికలలో ప్రకటించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని విద్యార్థులు వివాదాలు చేశారు. జరి ఒత్తిడికి తట్టుకోలేక విద్యార్థుల ప్రశ్నలకు జవాబివ్వటానికి మంత్రి అంగీకరించారు.

రెండవ ప్రశ్నకా వక్తలను తీసుకుపోయి ఎంటంలో తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌ల మధ్య అధికతేడా ఉండటానికి కారణమేమిటని విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబివ్వలేకపోయారు.

సభలో ప్రశాంతతను నెలకొల్పటానికి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు చేసిన ప్రయత్నాలు ఫలప్రదమయ్యాయి. అటుపిమ మంత్రివి పోలీసుల పాయంతో హాలు వెలుపలికి తీసుకుపోవలసివచ్చింది కాని విద్యార్థులు కూడా ఆయనను వెంబడించి వివాదాలు చేశారు.

కొలంబో, ఫిబ్రవరి 4

ప్రస్తుతం అమలులో ఉన్న నిర్బంధ సంబంధమైన అతిక్రమించడం డా ఇటీవల జరిగిన పీ హత్యం కుట్రలపై వార్తలను ప్రచురించడానికి అనుమతిస్తూ ప్రభుత్వం గతరాత్రి ఒక ఉత్తర్వు చేసింది.

నెహ్రూ స్వాగతంలో కాంగ్రెస్ కమ్యూనిస్టు పతాకాల చెలిమి

హైదరాబాదు, ఫిబ్రవరి 4

ప్రధాని నెహ్రూ నేడు గన్నవరం విమానాశ్రయంలో దిగి విజయవాడ వెళ్తున్న సమయంలో దారిలో అనేక చోట్ల చిరుదుకొమ్మలపైనా, స్తంభాలపైనా ఎతకాలు ఎగరి ఉండడం తిలకించారు. ఒకే చెట్టు లోని వేరు వేరు కొమ్మలపై కాంగ్రెస్ కమ్యూనిస్టు తాకాలు మాత్రం సహజీవనాన్ని నెపుతున్నాయి. మధ్య మధ్యలో ఎక్కడ ఎక్కడ జాండాలపై సమాన స్థాయిలో ఈ ఇరు ఎజెండాలు ఎగురుతున్నాయి, అక్కడక్కడ కొన్ని ఇళ్ళపై కేవలం వర్ణ పతాకమైన స్వతంత్ర పార్టీ జెండా కూడా కనపడుతున్నది.

ప్రయాణ మధ్యలో ప్రధానికి పూలమాలలు సమర్పించిన ప్రతి చోటా కాంగ్రెసు, కమ్యూనిస్టు ఎతకాలు, గుర్తులు, కలసి తిరిగాయి. ఉడి అయినవి అన్యోన్యమైనట్లుగా ఉన్నాయి

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉపముఖ్యమంత్రి ప్రధాని వెంట ఉన్నారు.

సూయజ్ పై ఇజ్రేల్ విమానాల అతిక్రమణ

కైరో, ఫిబ్రవరి 4

సూయజ్ ప్రాంతంలోని తమ పై పెనిక స్థావరాలను పోటోలుతీసే విమానాలను ఇజ్రాయిల్, విమానాలను ఫ్రెంచి పైలట్ నడుపుతున్నట్లుగా అరబ్ రిపబ్లిక్ అధికారులు విన్నట్లు ఇక్కడి అరోపించారు.

గత వదిరోజులలో సూయజ్ ప్రాంతం మీదుగా పలచగా చిన విమానాలు తమ సైనిక స్థావరాలను, రష్యాను చిదిగుమతి చేసుకొన్న సైనిక పరికరాలను పోటోలు తీయాలని యత్నించినట్లు కూడా వారు పేర్కొన్నారు.

అరబ్ రాజ్యాలు తమ పరిహద్దులను అతిక్రమించి ఇజ్రాయిల్ విమానాలపై అరబ్ రిపబ్లిక్ విధ్వంసక తీగగుళ్లు కాల్చులు జరిపా

పారిస్, ఫిబ్రవరి 4 ఐక్యరాజ్య సమితి

యూజా ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డ్ ప్రయాణించిన విమానానికి మూడవ ప్రయాణంలో ప్రమాదం సంభవించిన దీని రాయకి పెమాణిక దళ కమాండర్ ఎయిర్ వ్యవ సమితి విచారణ సంఘానికి తెలియజేశారు.

ప్రమాదానికి లోనైన ఈ విషయాన్ని ప్రపంచంగా ఎయిర్ ఫ్రాన్స్ ఖండించింది

ఆంధ్రునికి అలహాబాదు హిందీ పీఠం బిరుదు

హైదరాబాదు, ఫిబ్రవరి 4

అలహాబాదు హిందీ విశ్వవిద్యాలయం శ్రీ ఏకనాథ్ సాదేకు సాహిత్య మహోపాధ్యాయ బిరుదు ప్రదానం చేసారని ది.

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి సారిగా శ్రీ ప్రసాదేకు ఈ బిరుదు లభించింది.

ఇండియా పెట్రోలు పదార్థాలు

అమ్మకానికి సిద్ధంగాఉన్నటు ఇండియన్ ఆయిల్‌కంపెనీ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ఇండియన్ క్రూడాయిల్ నుంచి తయారు చేసిన పెట్రోలు ఇండియా ఈశాన్య ప్రాంతంలో ప్రస్తుతం అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు ఇండియన్ ఆయిల్‌కంపెనీ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలిపారు. ప్రభుత్వరంగంలో ప్రపథమంగా గౌహతిలో నెలకొల్పిన నూనెశుద్ధి కర్మాగారం తయారైన డిజిల్ ఆయిల్ 52000 గ్యాలన్లకు పైగా (18 రైల్వేబోగీలు) నేటినుంచి అస్సాం, పశ్చిమబెంగాలు బీహార్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో అమ్మబడుతుంది వచ్చే కొద్ది రోజులలో గౌహతి కర్మాగారం పెట్రోలు కూడా ఉత్పత్తిచేసి అ మ్మగలదని ఇండియన్ ఆయిలుకంపెనీ ప్రతినిధి తెలిపారు.

పంచాంగం

సోమవారం

5–2–1962

శ్రీ ప్లవ సంవత్సర మాఘ శుద్ధ పాడ్యమి రాత్రి 2-7 వరకు, శ్రవణం ఉదయం 7-10 వ॥ ఉపరిదినిన్న తెలవారు జామున 4-32 వరకు వర్జ్యం ఉదయం 10-42 మొదలు 12 7 వరకు దుష్టకాలై తెల్లవారుజామున 4-2 మొదలు

(అష్టగ్రహ కూటం)

వ్యాపారస్తులకు :- వెంటి బంగారాలు, వస్త్ర నూలు, నూనెల మంది, వ్యాపారములు సంతసంగా ఉండును.

రైతులకు :- యీరోజు నూతన పారంభములకు, మంచి కాదు, పశువులకు నీటి గండము రాకుండా జాగ్రత్త పడుచు.

మంచి చెడలు :- దేశాభ్యుదయము, గుప్త నిధి దొరుకుటకు, మంచిది, ప్రయాణములకు, యంత్రములు, ఆయుధములు వాడుటకు అధికారులను సంప్రదించుటకు డబ్బు లావాదేవీలకు మంచికాదు. గాయములు తగులవచ్చు అకస్మాత్తుగా వచ్చు అనుకోకుండువున్నవి.

అదృష్ట సంఖ్యలు :- 0–9–2

రాష్ట్రంలో అంటు వ్యాధుల పరిస్థితి

గత డిసెంబర్‌లో 84 మంది మృతి

హైదరాబాదు, ఫిబ్రవరి 4

1961 డిసెంబరు నెలలో రాష్ట్రంలో ఎవరికి కలరా వ్యాధి సోకలేదు. గత నెలలో 9 మందికి కలరాసోకి నలుగురు మరణించారు. అవసరమైన వ్యాధి నిరోధక చర్యలను వెంటనే అమలుజరుపుతారు.

విశాఖపట్నం, వల్లిమ, గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కడప అనంతపురం, చిత్తూరు జిల్లాలలోనూ హైదరాబాదు నగరంలోనూ మసూచికం చెమటు పొక్కులు వ్యాపిస్తున్నట్టు తెలుస్తున్నది మొత్తం 172 మందికి రాష్ట్రంలో యీ వ్యాధి సోకగా 44 మంది మరణించారు. గత నెలలో 145 మందికి యీ వ్యాధి సోకి 54 మంది మృతిచెందారు. వ్యాధి వ్యాపించిన ప్రాంతాలలోను, ఇతర ప్రాంతాలలోను టీకాలు వేశారు.

అనేకులు రాష్ట్రంలో ప్లేగు వ్యాధి వ్యాపించలేదు. ఐదారు ప్లేగు వ్యాధికి విజయవాడ పట్టణప్రాంతాలలో ప్లేగువ్యాధి వివారణ చర్యలు తీసుకున్నారు.

హైదరాబాదులోని జ్వర ఆస్పత్రిలో 46 మంది డిసెంబరు రోగులను చేర్చుకున్నారు. ఇందులో ఒకరు మరణించారు. అదే ఆస్పత్రిలో [illegible] 48 మంది ఎంటరిక్ జ్వర పీడితులను చేర్చుకున్నారు.

ఎనిమిది మంది పోలియో వ్యాధిసోకి ఖమ్మంలో ఒకరు మృతి చెందారు.

చిత్రసమీక్ష

మతంకన్న మానవత్వం ప్రధానం: "ధర్మపుత్ర" సందేశం

ఒక్కొక్క సందర్భ చిత్రం విడుదల కానున్నదంటే వీటితో కాలం ముడుచుచే ప్రేక్షకులు ఆవుతతో ఎదురు చూస్తారు. అలాంటిసంస్థలు దేశాలు దేశ ఐదుగురు కొద్దిగా మాత్రమే ఉన్నాయి. వాటిలో బి॥ ఆర్. ఫిలింస్ ఒకటి అని నిండుహృదయంగా చెప్పవచ్చు.

బి. ఆర్. చోప్రా ముద్రతో విడుదల అయ్యే చిత్రం అంటే కేవలం వినోదాన్నే కాక ఒక మహత్తర సందేశాన్ని కూడా మేళవించటం తీసుకు విజ్ఞానం అందరికీ కలిగింది. ఎకిరాస్తా వయోదోష, సాధన, కానూన్ వంటి మహత్తర చిత్రాలను సమర్పించి ప్రజల కాలంలో అగ్రశ్రేణి చిత్రనిర్మాతగా ఖ్యాతి చెందిన బి. ఆర్. ఫిలింస్ ఇటీవల "ధర్మ పుత్ర" అనే మరో మహత్తర చిత్రాన్ని విడుదల చేసింది.

జనవరి, అహమ్మదు మతకలహాలు వేడి ఇంకా పూర్తిగా చల్లారకముందే మతోన్మాదాన్ని అంతిస్తూ, జాతీయ సమైక్యతను దించి విధ్వంసాత్మక చిత్రాన్ని నిర్మించిన ఈ సంస్థ సాహసం దేశభక్తి ప్రశంసార్హం.

యావత్భారతదేశంలో మా భారతదేశం శ్రేష్ఠమైనదిగా పేరుపొందిన ఒక పేదదేశంలోని హిందువులు ముస్లింలు దిని పలసగా సంతోషంగా ఇక్కట్లకు గురిఅవుతున్నారు. దానిని అంతమొందించటం ఉత్తరులవిధి అదేదాని నలో సమైక్యతగా ప్రజలు పురోగమించాలి.

రెండు హిందూముస్లిం కుటుంబాలు ఎంతో అన్యోన్యమైత్రితో జీవిస్తుంటాయి. హిందూయువతి పరిపోతారు. కాని పోరుగు ఇంటిలోనే ఉన్న ఆయన ముస్లిం మిత్రుడు పూర్వమైత్రిని పురస్కరించుకొని మందలించిన తన మిత్రుని కుమారుడికి అండగా ఉంటాడు. ముస్లిం కుటుంబానికి పెద్ద ఆపదవచ్చి పడ్డది. ఆయుర్దేశ్యం చేయనుద్యుక్తులైన కూతురు (దానో) వివాహానికి ముందే గర్భవతి అయింది. నహాచ పాపిత మిత్రుని కోడుకు ఆ డాక్టర్ వద్దకు సాయానికై వచ్చారు. కళంకం నుంచి కాపాడమని కోరుతారు. దానోకు పుట్టబిడను తన బిడ్డగా లోకులకుచెప్పి పెంచుతానని డాక్టర్‌తో మాట ఇచ్చారు. దానో కొడుకును కన్నది. జన్మత్మ ముస్లిం అయిన దానుడు హిందూ కుటుంబంలో లీలగా పెరుగుతాడు.

స్వాతంత్ర్య పోరాటం ఉధృతమైంది. బ్రిటిష్ వలసాన్ని దించివేయాలని జరిగిన ఒక సంఘటనలో నవాబ్ సాబ్ చనిపోయాడు. దానో కోడుకు హిందువుగా అందులో కలిసి గట్టి యత్నాన్నాడిగా, వరిణమించాడు, ఇతనే దేశవిభజనకై ముస్లిం [illegible] ప్రత్యక్షమవ్వ, దాని ఫలితం రక్తపాతం హిందువులలో ప్రతికారవాంఛ పెరలాయి. హిందూమతోన్మాది, ముస్లింపై హత్యాకాండలో పాల్గొంటూ, అల్లరి తనతల్లి తనతండ్రి అని తెలియక దానోను, దానో తర్వాత చంపాలని వారి ఇద్దరు తగులబెట్టాలని పూనుకొంటాడు. డిలీప్‌గురించిన తండ్రి అనకుండవయం చెబుతాడు. డిలీప్ తుపాకులు పోతాడు ఒక వ్యక్తి హిందువు, లేక ముస్లిం అనేది కేవలం పెరిగిన కుటుంబ వాతావరణంపై ఆధారపడడం ఇది కేవలం కృత్రిమమైనదిబేధాలు, ఈధుగోడలమధ్యం కూల్చివేయాలన్న మతంపేరుతో గొంతులు కోసుకోవటం కేవలం పశుత్వం, ధర్మం అనేది మతాలకు అతీతమైనది. మతం కేవలం వ్యక్తిగత విశ్వాసమే ధర్మం సార్వజనీనం అయినది అని ఈ చిత్రం ప్రబోధిస్తుంది. ఈ చిత్రానికి ఆదార్య చతురసేనశాస్త్రి రచించిన నవల ఆధారం అయినా ఉన్నమాన్ సంభాషణలు రచించారు. మత కలహాల దృష్టిరీతులకు వ్యయంగా గురి అయిన వారిలో ఇమామ్ ఒకడు. సావిత్రి గీతాలు, దత్తారామ వంగీత చిత్రానికి మరింత శోభ చేకూర్చాయి.

నటులలో నవాబ్ పాత్రలో ఆశోక్ కుమార్, దానోగా మాలాసిన్హా అమె విద్దగా పెంచిన హిందూ బాలిక తుల్ గామన్ మోహన్‌కృష్ణ, విజయాలాయి, హిందూ మతోన్మాదిగా కిశోరీ, నటవర్గ వర్గం.

మతంకన్న మానవత ఉత్కృష్టం అనే సత్యాన్ని గురించడమే జాతీయ సమైక్యతా సాధనకు మార్గమని ప్రబోధించే ఈ చిత్రాన్ని అందరూ చూడటం అవసరం.

బెంగాలీ కావ్యం ప్రతుల జప్తు

హైదరాబాదు, ఫిబ్రవరి 4

"అస్పాండెపెర బెంగాలీ హత్యాకాండ" (అస్పాండ్ బెంగాలీల హత్యాకాండపై కవిత) అనే బెంగాలీ కావ్యం ప్రతులు నన్నింటిని జప్తు చేసుకుంటూ అస్పాం ప్రభుత్వం చేసిన ఒక ప్రకటన ఆంధ్రపత్రికలో గెజెట్లో పునర్ముద్రించబడుతుంది. ఉదయ్‌భారి వాస్తవ్యుడు శ్రీ ప్రత్యేంద్ర చంద్ర దెబ్బార్ రచించి యీ కావ్యపత్రాన్ని, పశ్చిమ బెంగాల్ రాయ్ గరక్‌లోని జాతీయ ముద్రణాలయంలో అచ్చు వేశారు.

ఖంపాలకు ఆయుధాలు

పాకిస్తాన్ నుంచి వెళ్ళటంలేదని వివరణ

కరాచీ, ఫిబ్రవరి 4

నేపాల్‌లోని ఖంపాకు ఆయుధాలు తెచ్చి ఇస్తున్నట్టు ఇటీవలే పాకిస్తాన్ నుంచి వస్తున్నాయన్న వార్తలను పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఖండించారు.

పాకిస్తాన్ పై దుష్ప్రచారం బోయడమే తన వార్తల ఉద్దేశ్యమన్నాడు ఆయన.

మంత్రుల పర్యటనలు

విద్యామంత్రి శ్రీ ఎస్. బి. వి పట్టాభి రామారావు ఆదివారం, కపిలేశ్వరపురం, పామర్రు, కాకినాడ, రాజమండ్రిలలో పర్యటించి ఫిబ్రవరి 8 వ తేదీ ఉదయం హైదరాబాదు చేరుకుంటారు. ఆ దేశాత్రి అయన కర్నూలు వెళ్ళి అక్కడ నుంచి పెదపాడు వెడతారు. ఫిబ్రవరి 8 వ తేదీ ఉదయం మధ్యాహ్నం పామర్రు. కాకినాడ, రాజమండ్రిలలో పర్యటించి ఫిబ్రవరి 8 వ తేదీ ఉదయం హైదరాబాదు చేరుకుంటారు. ఆ దేశాత్రి అయన కర్నూలు వెళ్ళి అక్కడ నుంచి పెదపాడు వెడతారు. ఫిబ్రవరి 8 వ తేదీ ఉదయం మధ్యాహ్నం పామర్రు చేరుకుంటారు. అయన ఆల్లాలో వ్యాపించిన ఫిబ్రవరి 7 వ తేదీ రాత్రికి హైదరాబాదు తిరిగి వస్తారు.

అయన ఫిబ్రవరి 8 వ తేదీ ఉదయం హైదరాబాదు జిల్లాలోని [illegible] వెళ్ళి, అక్కడికి తిరిగి రాజమండ్రి [illegible]. అయన ఫిబ్రవరి 7 వ తేదీ ఉ 6-30 గంటలకు మళ్ళీ పశ్చిమగోదావరి అక్కడ నుంచి కొడూరు, దేవరికి వెడతారు. అయన రాత్రి 10 గంటలకు తిరిగి హైదరాబాదు చేరుతారు.

మధ్యప్రదేశ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు పరీక్షలు

మార్చి 12 వ ప్రారంభం

జబల్‌పూర్, ఫిబ్రవరి 4

సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు నిర్వహించే ఎనిమిదవ మార్చి 12వ తేదీన ప్రారంభమవుతాయని బోర్డు కార్యదర్శి ప్రకటించారు.

బలహీనమైన గుండెను బాగా పని చేయించటానికి విద్యుత్ యంత్రం

మాస్కో, ఫిబ్రవరి 4

ఎకాడమీషియన్ అలెగ్జాండర్ బకులేవ్ ఆదివారం మాస్కోలో రెండవ వైద్య వేంపల్లో బలహీనమైన గుండెను బాగా పని చేయించటానికి ఒక ప్రత్యేకమైన విద్యుత్ యంత్రం ఉపయోగించబడుతున్నది.

"ఎలక్ట్రికల్ స్టిమ్యులేటర్" అనబడే యీ యంత్రం యింత ఒక్కటి ఎలా చేస్తుందో ఇటీవల అతి ప్రమాదకరమైన స్థితిలో ఒక రోగి వైద్యాలయానికి తీసుకొనిరాబడినప్పుడు రుజువయింది, అతని గుండె అతిమెల్లగా-చప్పుడుపికి 28 30 మాత్రమే-కొట్టుకొనుచు సాగింది. ఒక్కొక్కప్పుడు సమయంలో కొట్టుకోవటమే ఆగిపోతూ. ఆ సమయంలో రోగి స్పృహతప్పి పోతూ ఉండటం కూడా జరుగుతూ ఉండేది మందుల ప్రయోగ వల్ల యేమీ లాభం లేకపోయింది. కాని ఎలక్ట్రికల్ స్టిమ్యులేటర్ ను ఉపయోగించగానే గుండె మామూలుగా కొట్టుకొనటం మొదలు పెట్టింది.

కొనాన్ వైద్య విద్యా సంస్థలో దీనికు చేయబడిన ఒక సెమీ కండక్టర్ యంత్రం ఆకరం యీరోగి చికిత్సకు ఉపయోగించబడింది.

ఆ ఏరేషన్‌తో యీ చికిత్స ప్రారంభమయింది. జారిస్ బెదికిన్ అనే ఒక యువక శస్త్ర వైద్యుడు రోగి గుండెకు సమీపంలో వక్షపొరకం మధ్య ఒకచోట పెట్టి గుండెకు దరాలకు సన్నటి ఎంక్రోడులను అగిలించాడు అటుతర్వాత ఎంక్రోడుల రెండవ కొనలు యంత్రపరికరానికి తగిలించబడినాయి. అలా చేసిన తో గుండె మామూలుగా పనిచేయడం మొదలు పెట్టింది

ఎంక్రోడులను లోపలికి ప్రవేశపెట్టటానికి జరగవలసిన శస్త్ర చికిత్స చాలా సులభమైనదనీ, దీనిలో జబ్బుగా ఉన్నవారు కూడా యిబ్బందులేని శస్త్ర చికిత్సకులోను కాచుకుని యీ పద్ధతిలో అనుభవంగల వారు అంటున్నారు. రోగులకు ఎలక్ట్రికల్ స్టిమ్యులేటర్ చాలాకాలం ఉపయోగించినా, వారి గుండెకు పని చేయటంలో ఎలాంటి లోటు పాట్లు రావు.

ఈ యంత్రాన్ని గుండె మెలగా కొట్టుకొంటు న్నప్పుడు మాత్రమే ఉపయోగించాలి. గుండె కొట్టుకొని కొంచెం సేపు ఆగిపోయినప్పుడు ఉపయోగించకూడదు.

గుండె జబ్బును కలిగి ఉన్నవారికి చికిత్స జరపటానికి యీ యంత్ర పరికరం యే తయారైనా ఉపయోగ పడుతుందని కాని మీషియన్ బకులేవ్‌బాబ్ విలేకరితో మాట్లాడుతూ తెలియ జేసారు.

ఈరకం యంత్ర పరికరాలు అన్నిదే ప్రధాన చికిత్సా కేంద్రాలలో ఉపయోగించ బడుతున్నాయి. మాస్కోలోని శస్త్ర చికిత్సాలయంలో. గుండెపై శస్త్ర చికిత్స జరిపిన తర్వాతదానిని మళ్ళీ మామూలుగా ఎలా చేసేటట్టు చేయటానికి యీ యంత్ర పరికరం ఉపయోగించ బడుతున్నది.

ఈ రంగంలోని ప్రవీణులు లియోపుయొక్కడికి కాలంలోపే అక్కడికి నుడువుగా తీసుకొని పోవటానికి వీలుగా ఉండే సెమీకండక్టర్ ఎలక్ట్రికల్ స్టిమ్యులేటరీను తయారు చేయటంలో నిమగ్నులై ఉన్నారు. శేష గిరియార మంత వరిమాణంలో ఉండే యీ యంత్ర పరికరం రోగి శరీరంలోకి ఎంక్రోడులతో పాటు ప్రవేశ పెట్టబడుతుంది.

లియోపాల్డ్‌విల్ నుంచి గిజెంగా తరలింపు

సమితి అధికార ప్రతినిధి ధృవీకరణ

లియోపాల్డ్‌విల్, ఫిబ్రవరి 4

అంటాంటిక్ కోస్తాలోని మొవాండాపై కాంగోమాజీ ఉపప్రధాని ఆంటోనీగిజెంగా తరలి వెళ్ళినట్టు వచ్చిన వార్తను సమితి వర్గాల వారు గతరాత్రి ధృవీకరించారు.

ఉమంబా వర్గజనయకుడైన గిజెంగా అత్యర్థనపైనే కాంగోసైనిక శిబిరంమంది అయనను మార్చిరాత్రి బయటికి వచ్చినదని కూడా సమితి వర్గాలవారు తెలియజేశారు. లియోపాల్డ్‌విల్‌పై గిజెంగా కాంగోసైనికుల నిర్బంధంలో 15 రోజులు ఉన్నారు.

కాంగోదళాలకు గిజెంగా సైనికులకు మధ్య గతమాసంలో జరిగిన సంఘటన అనంతరం ప్రభుత్వం చేసిన అభిశంసన తీర్మానాన్ని అనుసరించి గిజెంగాను లియోపాల్డ్‌విల్‌కు కొనివచ్చారు.

అల్జీరియాలో దౌర్జన్య సంఘటనలు

14 మంది మరణం

అల్జీరియా, ఫిబ్రవరి 4

గత అర్థరాత్రి వరకు అల్జీరియాలో జరిగిన 28 దౌర్జన్య సంఘటనల ఫలితంగా పదకొండు మంది ముస్లిములు, ముగ్గురు యూరోపియన్లు మరణించారనీ, మరో 14 మంది ముస్లింలు గాయపడారనీ ఇక్కడికి చేరిన అధికార వార్తలు తెలుపుతున్నవి.

వెనుకబడిన దేశాలకు రష్యా ఆర్థికసహాయం

మొత్తం 2400 కోట్ల డాలర్లు మంజూరుచేసినట్టు క్రోడ్‌పత్రిక ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 4

ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికాలోని అభివృద్ధి చెందుతున్న దేశాలకు దీర్ఘకాలిక రుణాలకింద 2400 కోట్ల డాలర్లను రష్యా మంజూరుచేసినట్టు సోవియట్ కాంగ్రెస్ సంఘం కార్యనిర్వాహక క్రోడ్ పత్రిక ప్రకటించింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో భారతదేశం పరిశ్రమలనుంచి పొందిన ఆర్థిక సహాయంలో 1/3 భాగం రష్యానుంచి లభించినదని క్రోడ్ పేర్కొన్నది. మొదటి పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలనుంచి పెట్టుబడి అప్పుగా రూపేణా ఇచ్చిన సహాయంలో మూడవ వంతు రష్యా ఇచ్చింది. అప్పటిస్థానాన్ని 70 శాతం ఆర్థికసహాయాన్ని అందజేసింది.

మొత్తం 23 దేశాలలోనూ 880 పారిశ్రామిక సంస్థలను నెలకొల్పడంలో రష్యా ఆర్థిక సాంకేతిక సహాయాలను అందజేసింది.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో 4 వేల మంది రష్యా సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారని. వారు ఆ దేశాలవారికి ఈ రంగాలలో శిక్షణ నిస్తున్నారని కూడా క్రోడ్ పత్రిక పేర్కొన్నది.

కొత్తరకం దూరదర్శిని

మాస్కో, ఫిబ్రవరి 4

లెనిన్ గ్రాడ్‌లోని ఆప్టికల్ - మెకానికల్ యంత్రాగారం ఒక కొత్తరకం దూరదర్శినిని నిర్మిస్తున్నది. దానిని యీయొక్కడికి కాలాలపైకి ఎక్కడికి నుడువగా తీసుకొని పోవచ్చును.

ఈరకం దూరదర్శినికి ప్రత్యేకమైన స్థలాలతో అవసరంఉండదు. ఇంతకంటె ప్రధానమైన విషయం యేమిటంటె యీ దూరదర్శిని సూర్యమండలంలోని పేళ్ళు ఛాయాచిత్రాలను తీయటమే కాక, జీవనమయంగా కిరణాల విశేషతను కూడా అరువుతుంది. సూర్యగోళంలోయేర పాయువిక పదార్థాలు మండుతున్నయో, ఇ యెంతెంతగా ఉన్నయో కూడా కొత్తదూర్శిని అన్నటి కన్నుడే చెప్పగలుగుతుంది.

ఇదే యంత్రాలం చంద్రమండలం గ్రహాల యొక్క ఛాయా చిత్రాలను తీసే ఒక కొత్త కెమెరాను కూడా తయారు చేస్తున్నారు.

కృష్ణాజిల్లాలో విద్యాశాఖ అధికారుల సదస్సు

విజయవాడ, ఫిబ్రవరి 4

కృష్ణాజిల్లాలోని సమాజ అభివృద్ధి కేంద్రాలలోని విద్యా శాఖ అధికారులు, సాంఘిక విద్యా సంఘాల కులపనులు, సాంఘిక ఎస్. కె. వి. ఎ. ఎ. హెడ్ ఉపాధ్యాయులలో జరిగింది

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి ఎస్. ఈశ్వరమ్మ సదస్సులకు సాగతం చెప్పారు.

కలెక్టరు తన వారసంగంలో సంబంధిత రాష్ట్ర ప్రగతిని సమీక్షించారు. అధికారాన్ని క్రమేణా ప్రజల హస్తగతం చేయటానికే ఎందుకాతీ రాష్ట్రం ఉద్దేశ్య పడిందని వివరించారు.

పెనుగంచిప్రోలు సమాజ అభివృద్ధి కేంద్ర అధికారి శ్రీ టి. వీరసింగ్ ప్రసంగిస్తూ వారశాలలు సమాజ కేంద్రాలుగా రూపొందాలని అన్నారు.

ప్రణాళిక ఫలితాలను సక్రమంగా అమలు జరిపటానికి అనధికారులతో సహకరించవలసిందిగా శ్రీమతి ఈశ్వరమ్మ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పార్టీనుంచి 30 మంది బహిష్కరణ

గౌహతి, ఫిబ్రవరి 4

అధికార అస్సాం పార్టీనిన్నటి రోజున ప్రస్తుత శాసనసభ్యులతో సహా అస్సాంలో 30 మంది కాంగ్రెస్ వాదులను పార్టీనుంచి తొలగించారు.

కాంగోకు అదనపు సైనిక సహాయం

(ఆ)

సమితి కార్యదర్శి ఉథాంట్‌కు ప్రధానిఅదౌలా అభ్యర్థన

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 4

కాంగోకు అదనపుసైనిక సహాయాన్ని అందజేయవలసిందని ఐక్యరాజ్యసమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను సిరిల్‌అదౌలా నిన్న అభ్యర్థించారు.

ఉథాంట్‌తో రెండుగంటలపాటు నిన్న జరిపిన సంప్రదింపులలో కాంగో ప్రధాని అదౌలాపై అభ్యర్థన చేశారు. అదౌలా అగ్రమానవతరం 36 గంటల మీద ఉథాంట్ రెండు సార్లు యాత్ర సమావేశమయ్యారు.

నిన్న జరిగిన సమావేశానంతరం ఉథాంట్ విలేకరులతో ప్రవచిస్తూ కాంగో శాంతి భద్రతల రక్షణకై అదనపు దళాలు అనవసరమని, సైనిక బలం తగ్గించకపోయినందువల్ల కోప్పు కీలక ప్రదేశాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయలేకపోవడం జరిగినదనీ అదౌలా వివరించారు.

కాంగో సమస్యపై ఐదవ మండలి దర్శించదనవసరం లేదని ఉథాంట్‌తో సమావేశం జరపలేదనీ ముందు అదౌలా పత్రికా విలేకరులతో అన్నారు.

రిపబ్లిక్ విదేశాంగమంత్రి జోరిన్ నేను తనను కలుసుకోడానికి నిరాకరించారు. అదేలాను అభ్యర్థించారు. బహుశా తన విధానాన్ని స్పష్టం చేయడానికి ఇలా అభ్యర్థించి ఉంటారని భావిస్తున్నారు. కాంగో సమస్యపై చర్చించాలని రష్యా ప్రతిపాదనను గతవారం ఐదవ మండలి తిరస్కరించిన సంగతి పాఠకులకు విదితమే తన మంత్రి వర్గంలో సంప్రదించనందువల్లనే ఈ ప్రతిపాదనకు నేను అభ్యంతరం తెలిపానని అదౌలా వివరించారు.

గిజెంగా నిర్బంధాన్నికూడా ఉథాంట్ ప్రస్తావించారనీ, అయనకు ఎటి ప్రమాదం లేదనీ పూర్తిగా సురక్షితంగా జరుగుతుందనీ అదౌలా హామీ ఇచ్చినట్లు సమితి ప్రతినిధి తెలిపారు.

ఆఫ్రికా రాష్ట్రాల ప్రతినిధులతో నిన్న జరిపిన అనధికార సమావేశంలో కూడా గిజెంగా రక్షణపంటి విషయం ఆటు వంటి హామీనే అదౌలా ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఇటలీ మ్యూజియంలోని అమూల్య వస్తువుల అపహరణ

గాలెట్టో (ఇటలీ), ఫిబ్రవరి 4

యుటెస్కన్ మ్యూజియంలోనుంచి కోట్లకొలది విలువగల అమూల్యమైన ప్రాచీన వస్తువులను ఆగంతకులు ఎవరో అపహరించారు.

బోయిన వస్తువులలో ఒకటి (నెక్లెస్) క్రీస్తుకు పూర్వం 6 వ శతాబ్ద నాటిది. దాని విలువ సుమారు 10 లక్షల డాలర్లవరకు ఉంటుంది. మరికొన్ని ప్రాచీన వస్తువుల విలువను ఇంత అని అంచనా వేయటానికి కూడా వీలులేదు.

ఖండారు నాయకే వ్యతిరేకులే ఈ కుట్రకు కారకులు

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో ప్రకటన

కొలంబో, ఫిబ్రవరి 4

సింహళ మాజీ ప్రధాని హత్యకు కారణమైన ప్రతీకార శక్తులే తన ప్రభుత్వాన్ని కూలదోయటానికి గత ఆదివారం ప్రయత్నించినట్టు ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే విలేకరులతో అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సమితి పీరామాన్ పళాలిస్వామికి ప్రవేశపెడుతున్న వందకాల నష్టపరిహార ప్రతిపత్తిని సభకు సమర్పించారు. ఈ ప్రయత్నంలో ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని ఇవ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దేశ అభివృద్ధివల్ల లాభపొందిన వారికి లోటుపాటులు పొరాన్యాన్ని సహించక ప్రగతి విరోధి చర్యలకు దిగుట [illegible] యియనుకు కూడా శ్రీమతి సిరిమావో అన్నారు.

శ్రీమతి సిరిమావో నేటి ఉదయం కొలంబోలో పూజలతో స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. గత ఆదివారం జరిగిన సైనికాధికారుల తిరుగుబాటు విఫల ఫలితాలు దేశ ప్రజల ఈ ఉత్సవాలలో అందరూ పాల్గొనలేదు. కార్మికులు కూడా కొన్ని ప్రదేశాలలో రోజువారీ పని చాలా మందకొడిగా జరుగుతున్నదని తెలియవస్తున్నది. వ్యక్తులను గురించి ప్రజలు అడుగుతూ చెయ్యకుండా ఉన్నారని అదుపుల ఉత్సవాలలో కూడా సంతోషంలో వాళ్లు లేకపోతున్నారని ఎత్తి చూపుతున్నారు.

కాశ్మీరు ప్రధానిపోటి లేకుండా ఎన్నికయ్యే సూచన

శ్రీనగర్, ఫిబ్రవరి 4

కాశ్మీరు ప్రధాని, జాతీయ ఏకీకరణ అధ్యక్షుడు శ్రీ బక్షీగులాం మహమ్మద్ బక్షి [illegible] శ్రీనగర్ నియోజకవర్గం నుంచి శాసన సభ స్థానానికి సామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

ఎన్నికలలో నైతిక నియమావళి అమలుపై జర్నలిస్టులతో చర్చ

బొంబాయి, ఫిబ్రవరి 4

ఎన్నికల సందర్భంలో ఏర్పాటు చేయబడిన "నైతిక నియమావళిని" పరిశీలించడం కీయ పార్టీలు పూర్తిగా అనుగుణ్యంగా పడుచుకొనేలా ప్రయత్నించటానికి సర్వ విధాలా తోడ్పడాలని కోరేందుకు బుధవారంలోని వివిధ వార్తా సంస్థల సంపాదకుల సమావేశ మొకటి ఈరోజు మధ్యాహ్నం బొంబాయి పరోపదేశ సంస్థలో ఏర్పాటు చేసింది.

పూనానగర సమాజ్ ప్రబోధన సంస్థ అధ్యక్ష, రాజకీయ శాస్త్ర విద్యాలయ నారి అధ్యక్షుడు సమావేశం ప్రారంభించారు. ఈ సమావేశం ఎన్నికల నియమావళిని పాటించని రాజకీయ పార్టీ విమర్శకు గురికాకుండా లేదనీ ఈ సమావేశం ఒక తీర్మానంలో పెర్కొన్నది.

ఏకాదశ సూత్ర నైతిక నియమావళిలో ప్రత్యర్థుల ప్రచారానికి విఘాతం కలిగేలా, ఏ అభ్యర్థి ప్రవర్తించకూడదని. ఇతరుల సభలు సమావేశములలో అల్లర్లు, వ్యక్తిగత దూషణలు చేయటంకూడదనీ, ప్రత్యర్థులను ఓడించటమే లేయంగా అధికార దుర్వినియోగం చేయకూడదనీమున్నగునియమాలు ఉన్నవి.

హైదరాబాద్‌లో అమెరికా విద్యార్థి జీవితంపై ప్రదర్శన

ఈ నెల 6 వ తేదీన ప్రారంభం

మద్రాసు, ఫిబ్రవరి 4

ఫిబ్రవరి 6 వ తేదీన మంగళవారం సాయంత్రం 6–30 నిముషాలకు హైదరాబాద్ కాంగ్రెస్ పిక్నిక్‌లో జరిగే "అమెరికాలో విద్యార్థి జీవితం" అనే ఫోటో ప్రదర్శనానికి ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. సి. పాయ్, ఐ. సి. ఎస్., ప్రారంభోత్సవము చేస్తారు. హైదరాబాదు అమెరికా సమాచార గ్రంథాలయాధికారి శ్రీ కాన్ సాంబైక్ ఎస్. పావలాప్ ఈ ప్రదర్శనాన్ని వివరిస్తారు.

అమెరికా సమాచార కార్యాలయం వారు అన్ని [illegible] ఈ ప్రదర్శనలో 25 ఫోటోలు మొదలైనవి ఉంటాయి. ఇవి అమెరికాలో ఉన్నత విద్యాలయాల గురించి వివరిస్తాయి. ఫిబ్రవరి 7 వ తేదీనుంచి 12 వరకు దీనిని ప్రజలు ఉచితంగా చూడవచ్చు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరువబడి ఉంటుంది.

అమెరికన్ యూనివర్సిటీలలో విద్యా వ్యాసాలకు సంబంధించిన సమాచారాన్ని ఈ ప్రదర్శనం సుదీర్ఘకరం చేస్తుంది తీరిక సమయాలలో ఛాత్రులు కార్యక్రమాలపాటు, క్రీడలు, పరిశోధనలు మున్నగునవి కూడా దీనిలోనుండవు. విద్యార్థి వసతి గృహం నమూనా కూడా దీనితోపాటు ప్రదర్శించబడుతుంది.

ఈ నెల కొలది నెలల్లో ఈ ప్రదర్శనం ఏడు దక్షిణ [illegible]లలో ఏర్పాటు చేయబడింది. వేల కొలది కాలేజి విద్యార్థులు, విద్యా బోధకులు అనేకులు దీనిని చూచి మెచ్చుకొన్నారు

కోటగిరి గ్రామం కల్లు దుకాణాలవద్ద పికెటింగ్

హైదరాబాదు, ఫిబ్రవరి 4

సర్వోదయ నాయకుడు - నాదు సుబ్రహ్మణ్యం నాయకత్వాన గత అయిదు రోజుల నుండి నిజామాబాదు జిల్లా కోటగిరి గ్రామంలో కల్లు దుకాణాల ముందు పికెటింగ్ జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ పికెటింగ్‌లో శ్రీమతి రత్నమ్మ, సుబ్బమ్మ శ్రీయుత సూర్యనారాయణ, ఏ. సూర్య నారాయణ, గుట్టా సుబ్బారావు వి వెంకటేశ్వరులు, వెంకటేశ్వరావులు నాదు సుబ్రహ్మణ్యానికి తోడ్పడుతున్నారు.

ఈ ఉద్యమం శాంతి యుతంగా కొనసాగుతున్నదనీ, దీనివలన కల్లు అమ్మకం కొంచెం మందకొడిగా సాగుతున్నదనీ తెలుస్తున్నది.

ఆకాశవాణి

మంగళవారం 6-2-62

హైదరాబాద్-ఎ

405.4 మీ (640 కిలోసై)

ఉ॥ 6-30 సు సంగీత 6-35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ విషయాలు 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శకలం 7-30 విజయవాడ నుండి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 భీమ్‌సేన్‌జోషి ఠుమ్రీ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 సుగమ్ సంగీత్ 1-15 సుర్బీ సంగీత్ 1-30 వాద్య గోష్ఠి 1-40 తెలుగులో వార్తలు, 2-10 హైదరాబాద్ నుండి 2-15 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ నుండి 2-31 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్య సందిది 6-30 నగరవాణి స్వీయకవిత అరిపిరాల విశ్వం ఎలిస్ సంగీత్ 7-00 తెలుగులో వార్తలు 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 సుగమ సంగీత్ 7-45 రేడియో రూపకాలు 7-55 విరామ సంగీతము 8-00 ప్రకటనలు (ఉర్దూ) 8-10 విరామ సంగీతం 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-25 విరామ సంగీతం 8-30 స్వాతంత్ర్యజ్యోతి కీర్తనలు, విలయ విద్యాంసులు 9-00

సామ్రాజ్యవాదులపై ఆల్బేనియన్ నాయకుల మోజు

—:(o):—

సుస్లోవ్ ఆరోపణ

మాస్కో, ఫిబ్రవరి 4

ఆల్బేనియాలో కమ్యూనిస్టు అగ్రనాయకుడు ఏన్వెర్ హోక్స. ఆయన అనుచర వర్గమూ, సామ్రాజ్య వాదులతో బహిరంగంగా లాలూచీలు ప్రారంభించినట్టు సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రెల్ కమిటి కార్యదర్శులలో ఒకరైన శ్రీ మైషేవ్ సుస్లోవ్ ఆరోపించినట్టు ప్రావ్దా పత్రికా తెలుపు తున్నది.

ఆల్బేనియా కమ్యూనిస్టు నాయకులను అతివికృతంగా విమర్శిస్తూ సుస్లోవ్ చేస్తున్న ఉపన్యాసంలోని అన్ని భాగాలను ప్రావ్దా పత్రిక వేడి ఉదయం సంచికలో ప్రకటించింది.

కెన్యాలో స్థానిక తెగల దౌర్జన్యాలు

కెన్యాటా ఖండన

నైరోబి, ఫిబ్రవరి 4

కెన్యాలో దౌర్జన్య చర్యలను ప్రోత్సహిస్తున్న కొన్ని కెన్యా తెగలను కెన్యాట్టా తీవ్రంగా విమర్శించారు.

అడవులలోకి వెళ్ళి అక్రమ వాసం చేయటం వల్ల మరేమి సాధిస్తారు? అలా అడవులలోకి వెళ్ళినవారు ఇక్కడ వేలాది మంది ఉన్నారు. దీని కలత పరిచేమేమి ఉండదని వాళ్లే మీకు చెపుతారు.

అడవులలోకి వచ్చి రహస్య సమావేశాలలో పాల్గొని ప్రమాణస్వీకారం చేయమని అధికారులనూ కోరేవారు వారిని తప్పుడు మార్గాన పట్టిస్తున్నారు. కెన్యాకు స్వాతంత్ర్యం లభించటంలో ఆలస్యానికి వారే కారణులు" అని నిన్న ఇక్కడ తన వినోదాత్మక వర్గం పోర్టుహార్ లో కి చేరిన మంది ఆఫ్రికన్లుపాల్గొన్న ఒకఉపన్యాసంలో శ్రీ కెన్యాట్టా హెచ్చరించారు.

ప్రజలు చట్టాన్ని విరసావహించాలనీ, స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, ఏదం రూపు మాయదనీ, అందువలన అందరూ దీనికి తల వొగ్గాలని కెన్యాట్టా బోధించాడు.

గతాన్ని విస్మరించి సహజీవనాన్ని అలవరచుకోవాలని వారు కోరాడు.

మొరార్జీదేశాయ్‌కి వ్యతిరేకంగా ప్రదర్శనలు

బొంబాయిలో 28 మంది

మహిళలతోసహా 300మంది అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 4

కేంద్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ముఖ్య అతిథిగా ఉత్తర బొంబాయిలోని ముంబిపిల్‌గాన్ పురాణ వాసకరణ మహోత్సవాన్ని జరిపించడాన్ని విరసవగా పిన్న వయస్కుల మహారాష్ట్ర సమితి ప్రదర్శనలు జరిపింది.

ఈ ప్రదర్శనలో పాల్గొన్న 2000 మందిలోనూ సుమారు 300 మందిని పోలీసులు అరెస్టుచేశారు. వీరిలో 28 మంది మహిళలు కూడా ఉన్నారు. అరెస్టయిన ప్రముఖులలో కమ్యూనిస్టు నాయకుడు ఎస్. ఎ. డాంగే, పార్లమెంటుసభ్యుడు శ్రీయుతులు లాజ్‌పెత్రే, ఎమ్. జి. మహే, శాసనసభ్యులు శ్రీయుతులు పి. కె. అత్రే ఎస్. జి. బర్వే, కార్పొరేషన్ సభ్యులు, రానున్న ఎన్నికలలో పోటీచేస్తున్న సమితి అభ్యర్థులు ఉన్నారు. అరెస్టయినవారందరినీ ఉత్సవం పూర్తికాగానే విడుదలచేశారు.

ఈ గార్డెన్‌కు కింగ్స్‌సర్కిల్ అనే పేరును తీసివేసి ఉద్యాన సంఘానికు, కాంగ్రెసువాది శ్రీ బి. ఎస్. మహేశ్వరి పేరు పెట్టారు.

